అన్వేషణ కొనసా..గుతూనే ఉంది

నిందితులను పట్టుకునేదెప్పుడు ? ..
నెలల తరబడి కొనసాగుతున్న గాలింపు .. ఇంకా చిక్కని ఆచూకీ

సిటీబ్యూరో, మార్చి 6(నమస్తే తెలంగాణ): ఇవన్నీ హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన ఘటనలు.. నిందితులకోసం పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండాపోతున్నది. ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే. ఇలాంటి ఉదంతాలు చాలా వరకు జరుగుతున్నా నిందితులు మాత్రం చిక్కడం లేదు. నేరం జరిగిన వెంటనే నిందితులను పట్టుకోవడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు చాలా కేసుల్లో విఫలమవుతున్నాయి. దోపిడీలు, దొంగతనాలు, హత్యలు.. నేరం ఎటువంటిదైనా కొన్ని కేసుల్లో నేరగాళ్ల జాడ నెలలు గడిచినా దొరకడం లేదు. ప్రధానంగా నగరంలో సంచలనం సృష్టించిన ముఖ్యమైన కేసుల్లోనూ ఈ పరిస్థితే కనిపిస్తున్నది. నెలల తరబడి నిందితుల కోసం అన్వేషణ కొనసాగిస్తున్న పోలీసు బృందాలకు చివరకు కేసు పక్కన పెట్టాల్సిన పరిస్థితి వస్తున్నది. ఒక్కో కేసులో ఒక్కో రీతిలో నిందితులు పోలీసులకు సవాల్ విసురుతూ దేశం దాటి పోతున్నారు. నేపాల్, బంగ్లాదేశ్ తదితర ప్రాంతాలకు పారిపోతున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. తమను దేశం దాటించడానికి అక్కడ ఉన్న దళారులతో కూడా ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారనే సమాచారం నగర పోలీసులకు ఉంది. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌లలో 20శాతం కేసులు పెండింగ్‌లో ఉన్నట్లుగా అంచనా.

దర్యాప్తులో నిస్తేజం..!

నిందితులను వెతికే క్రమంలో ఆర్థిక వనరుల విషయంలోనూ కొంత సమస్య తలెత్తుతున్నదని, దీనికి సంబంధించి కొన్నిచోట్ల తామే సొంతంగానే ఖర్చు చేస్తున్నామని ఒక పోలీస్ అధికారి వాపోయారు. నేరస్తులను కనిపెట్టడంలో తెలంగాణ పోలీసులకు దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఏ రాష్ట్రంలో లేని సీసీ కెమెరాలు, వాహనం ఎంత వేగంగా వెళ్తున్నా రిజిస్ట్రేషన్ నంబర్ గుర్తించే సాంకేతికత హైదరాబాద్ పోలీసుల సొంతం. కేసుల దర్యాప్తుల్లో పోలీసులు తీసుకుంటున్న చర్యలు సోషల్ మీడియాలోవైరల్ అవుతున్నాయి. దీంతో మారుమూల ప్రాంతాలకు కూడా నేరగాళ్ల సమాచారం చేరుతోంది. అత్యాధునిక సాంకేతికత ఉన్నా.. నిందితులను కనిపెట్టడానికి పోలీసుల ప్రయత్నాలు ఫలించడం లేదు.

సరిగ్గా యాభైరోజుల క్రితం... బీదర్‌లో ఏటీఎం నుంచి చోరీ చేసి అఫ్జల్‌గంజ్‌కు వచ్చి జనవరి 16న నగరంలో కాల్పులు జరిపారు. ఈ కేసులో ఇద్దరు నేరస్తులు పోలీసుల కంటపడకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు నిందితులను పోలీసులు పట్టుకోలేదు. వారి కోసం పోలీసు బృందాలు వెతుకుతున్నా నిందితుల జాడ కనిపెట్టలేని పరిస్థితి. నగరం నుంచి ఎటు వెళ్లారో ఎక్కడికి చేరుకున్నారో పోలీసులు చెప్పలేకపోతున్నారు

గత ఏడాది దోమలగూడలో స్వర్ణలత అనే వృద్ధురాలిని హత్యచేసి ఇద్దరు దొంగలు కోటి రూపాయల సొత్తుతో ఉడాయించారు. ఈకేసులో మనోజ్, రాహుల్, మహేశ్ అనే నిందితులు అప్పటి నుంచి పరారీలో ఉండగా ఇటీవల నారాయణగూడలో జరిగిన ఓ చోరీ కేసులో మనోజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ కూడా మనోజ్ పనిమనిషిగా చేరి కొంతకాలంగా పనిచేసినప్పటికీ పోలీసులు పసిగట్టలేకపోవడం గమనార్హం. ప్రస్తుతం రాహుల్, మహేశ్‌ల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఇదే ఏడాది జనవరిలో బంజారాహిల్స్, ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఓ వ్యక్తికి చెందిన కారు ఎత్తుకెళ్లి చైన్‌స్నాచింగ్ చేసిన ఘటనలో ఇప్పటివరకు నిందితుడు దొరకలేదు.బంజారాహిల్స్ రోడ్‌నెంబర్ 12లో కారు ఎత్తుకెళ్లి ఆనందనగర్ సమీపంలో ఓ మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఆరు పోలీస్ బృందాలు నిందితుడి కోసం గాలించినా ఇప్పటివరకు పట్టుకోలేదు.

గత డిసెంబర్‌లో బంజారాహిల్స్ పరిధిలో ఒక విశ్రాంత అధికారి పేరు మీద ఉన్న స్థలాన్ని కొట్టేయడానికి కొందరు ప్రయత్నించారు. ఆయన బతికుండగానే డెత్ సర్టిఫికెట్లు, నకిలీ వారసత్వ సర్టిఫికెట్లు సృష్టించారు. ఇందుకు సంబంధించి ఫిలింనగర్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఇప్పటివరకు వారు పోలీసులకు చిక్కలేదు.

గతసంవత్సరం అక్టోబర్‌లో అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధి డిడి కాలనీలో లింగారెడ్డి, ఊర్మిళాదేవి అనే వృద్ధ దంపతులను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్యచేశారు. తలపై బాది, గొంతుకోసినట్లుగా పోలీసులు గుర్తించారు. అయితే నిందితులెవరు.. ఎందుకు వీరిని హత్య చేశారనేది ఇప్పటివరకు పోలీసులు తేల్చలేకపోయారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించినా నిందితులు మాత్రం ఇప్పటివరకు ఎవరనేది గుర్తించకపోవడం, ఈ కేసు మిస్టరీగానే మిగిలిపోయింది.

ఇంట్లో నగదు, బంగారం చోరీ

జీడిమెట్ల, మార్చి 6:ఇంటి కిటికి తొలగించి ఇంట్లోకి చొరబడిన దొంగలు రూ.15 వేల నగదుతో పాటు 19 తులాల బంగారు ఆభరణాలను, 500 గ్రాముల వెండి వస్తువులను దోచుకెళ్లారు. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డీఐ కనకయ్య తెలిపిన ప్రకారం.. సుభాష్‌నగర్ డివిజన్ అపూరూపకాలనీకి చెందిన పీంటు హుదేత్ బుధవారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి శుభకార్యం నిమిత్తం కలకత్తాకు వెళ్లారు. గురువారం శేరిలింగంపల్లిలో ఉండే తన బావ రతన్ చంద్రా మండల్‌కు ఫోన్ చేసి అపూరూపకాలనీలో ని ఇంటికి వెళ్లి చూడాల్సిందిగా కోరారు. ఇంటికి వెళ్లి చూడగా కిటికి తొలగించి ఉంది. తలుపులు తెరిచి లోపలికి వెళ్లగా బీరువా తెరిచి ఉంది. బీరువాలో ఉన్న రూ.15 వేల నగదుతో పాటు 19 తులాల వివిధ నగలు, 500 గ్రాముల వెండి వస్తువులు కనిపించలేదు. దీంతో బాధితుడి బావ గురువారం జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL



★KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

ASTROLOGY

★శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

WATER PROOFING

★శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

PLOT FOR SALE



★ORR Exit No: 10, నాగోల్, పసుమాముల, తారామతిపేట్‌కు దగ్గరలో HMDA, RERA Approved Plots గజం: 12,900/- మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9392164556. NT-330575

WANTED TEACHERS

★Req. Teachers Academics: Principals, V.P's, PGT, TGT, Primary & KG for all Subjects, Non-Academic Librarian, Music & Dance Master, H.R., Sports Coaches, Drivers & Transport Incharge. Walk in on 8th & 9th Mar. Sloka The School, Balapur X Road. Ph: 7071001222. NT-330708

CHANGE OF NAME

★I, KODAVAKANTI MANJULA, W/o. Kodavatikanti Srinivas Reddy, R/o. House No. 3-70, Gungal Village, Yacharam Mandal, KV Ranga Reddy-501 506, have Changed My Name to KODAVATIKANTI MANJULA. NT-41676

★I, KODAVAKANTI SRINIVAS REDDY, S/o. Kodavakanti Lakshma Reddy, R/o. House No. 3-70, Gungal Village, Yacharam Mandal, KV Rangareddy District-501 509, have Changed My Name to KODAVATIKANTI SRINIVAS REDDY. NT-41676

★I, BUSSU APOORVA REDDY, W/o. Bussu Ravi Kanth Reddy, R/o. H.No. 17-1-383/M/27/A, Manohar Nagar Colony, Saidabad, Hyderabad-500 059. My Marriage beforemy Name is K.APOORVA REDDY, D/o. Kamballapally Surender Reddy". After My Marriage New Name Changed as a "BUSSU APOORVA REDDY, W/o. Bussu Ravi Kanth Reddy". NT-330707

CHANGE OF NAME

★I, P.KANAKA LAKSHMI, W/o. Nalkila Nagaraj, R/o. H.No. 6-3-1185/76/5, BS Maktha, Near Hanuman Temple, Begumpet, Hyderabad, Pin-500 016, have Changed My Name to NALKILA BHAGYA LAKSHMI. NT-41718

★I, AANUJ BHUTORIA, S/o. Rajkumar Bhutoria, R/o. Plot No. 186, Sy.No. 157/8, Gunrock Enclave Co-operative Housing Society, Phase-II Secunderabad-500 009, Telangana for personal reasons, I have Changed My Name from AANUJ BHUTORIA to ANUJ BHUTORIA for all purposes. NT-1855

LOST

★I, RALLABHANDI ARUNA HIMA BINDU, D/o. Rama Chandra Murthy Rallabhandi, R/o. Flat No. 903, Tower-12, Praja Pagga Polis, KPHB Colony, Medchal, Pin: 500 072, Hyderabad, while I was traveling from KPHB to S.R. Nagar. I Lost My Passport bearing Number: U4793790. If found, plz. Call: 8374749966. NT-330706

★I, GUNDU SAI SAMHITHA, D/o. Gundu Mohan Rao, R/o. Flat No. 303, 3rd Flr., Pearl Residency, Puppalaguda, Manikonda, Gandipet (M), R.R. Dist-89, T.S. has Lost My Original Passport No: Y9210026, while travelling from Puppalaguda to Narsingi. If anyone found pls. Cont: 9515400368. NT-330651

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పేదలకు వరం సీఎం రిలీఫ్‌ఫండ్

కూకట్‌పల్లి క్యాంప్ ఆఫీసులో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6:అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫతేనగర్ డివిజన్‌కి చెందిన పి.కవిత(మోహన్)కు రూ.2 లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. మాట్లాడుతూ...పేదలకు కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మూసాపేట: మూసాపేట డివిజన్ పరిధి జనతా నగర్‌లో ఆర్యవైశ్య సంఘం మూసాపేట, ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ హాజరై అక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, శేఖర్ గుప్తా, నీతి రాములు గుప్తా, శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6: మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా జరిగాయి. గురువారం సర్కిల్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథులుగా డీసీ వంశీకృష్ణ పాల్గొని మహిళల సంఘాల సభ్యులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంద్రసేన, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

దుండిగల్, మార్చి 6:కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, బాచుపల్లి మండల పరిధి, కోమటికుంటలో నిర్మిస్తున్న వాసవి కన్‌స్ట్రక్షన్స్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట కార్పొరేషన్‌కు చెందిన ఆకుల సతీశ్, మరికొందరు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.

పైపులైన్ నిర్మాణ పనులతో ట్రాఫిక్ మళ్లింపు

జీడిమెట్ల, మార్చి 6: జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పైపుల నిర్మాణ పనులలో భాగంగా గురువారం నుంచి 60రోజులపాటు ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నట్లు జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ గురువారం తెలిపారు.శ్రీ సాయి వెయిట్ బ్రిడ్జి నుంచి రంగ భుజంగ థియేటర్, షాపూర్‌నగర్ వరకు 1200ఎంఎం డయాఇన్‌లైన్, అవుట్ కోటెడ్ ఎంఎస్ పైపులైన్‌తో 12ఎంఎం మందం కలిగిన ఎంఎస్ ప్లేట్‌తో తయారు చేయబడిన దెబ్బతిన్న పీఎస్‌సీ పైపులైన్‌ను వేయడం, భర్తీ చేయడం దృష్ట్యా ట్రాఫిక్‌ను మళ్లింపు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు గండిమైసమ్మ నుంచి సుభాష్‌నగర్ వైపు వచ్చే వాహనాలను జేఈటీఎల్ కమాన్ కుడి వైపునకు- పారిశ్రామిక ప్రాంతం-సాయికాంత-సుభాష్‌నగర్ వద్ద మళ్లిస్తారు. సుభాష్‌నగర్ నుంచి బాలానగర్ వైపు వచ్చే వాహనాలను సాయికాంత జంక్షన్ వద్ద మళ్లిస్తారు. సుభాష్‌నగర్ నుంచి బహదూర్‌పల్లి వైపు వచ్చే ట్రాఫిక్‌ను గండిమైసమ్మను సాయికాంత జంక్షన్ -టేక్ కుడివైపు జీడిమెట్ల ఇండస్ట్రీయల్ ఏరియా జేఈటీఎల్ కమాన్ మెయిన్ రోడ్డు, సూరారం బహదూర్ పల్లి గండిమైసమ్మ వద్ద మళ్లిస్తారు. బాలానగర్ నుంచి సుభాష్‌నగర్ వైపు వచ్చే ట్రాఫిక్ సనా బావర్చి హోటల్ టెక్ ఎడమ వైపుకు ఆదర్శబ్యాంకు లేన్ సాయికాంత -సుభాష్‌నగర్ వద్ద యు టర్న్ తీసుకుంటుందని పేర్కొన్నారు.

పాండిచ్చేరి వైస్ చాన్స్‌లర్‌గా ప్రొ.ప్రకాశ్‌బాబు

కొండాపూర్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్‌లైఫ్ సైన్సెస్ విభాగంలోని బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ ప్రొఫెసర్ పి.ప్రకాశ్ బాబు యూనివర్సిటీ ఆఫ్ పాండిచ్చేరి వైస్ చాన్స్‌లర్ గా నియమితులయ్యారు.

పన్ను బకాయిదారులకు నోటీసులు

మియాపూర్ మార్చి 6: చందానగర్ సర్కిల్ పరిధిలో పన్ను బకాయి దారులపై అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. ఇప్పటికే సర్కిల్ పరిధిలో భారీగా పన్ను బకాయి ఉన్న ఓ వాణిజ్య భవనాన్ని కొద్ది రోజుల కిందట సీజ్ చేశారు. పన్ను చెల్లింపు చేయకపోవడంతో ఇంకా సీస్ కొనసాగుతూ ఉన్నది.ఆర్థిక సంవత్సరం కొద్ది రోజుల్లో ముగియనుండటంతో ఎలాగైనా పన్ను బకాయిలతో పాటు 100% పన్ను వసూళ్ల లక్ష్యాన్ని చేరుకునేందుకు తీవ్ర కసరత్తులు చేస్తున్నారు. కాగా చందానగర్ సర్కిల్ పరిధిలో సుమారు 400 వాణిజ్య భవనాలు, నివాస సముదాయాల నుంచి పెద్ద మొత్తంలో పన్ను బకాయి నెలకొని ఉంది. ఇప్పటికే బకాయిదారుల వివరాలను సేకరించి వారికి నోటీసులను జారీ చేస్తున్నారు. నోటీసులకు స్పందించి పన్ను బకాయిలను క్లియర్ చేయాలని, లేని పక్షంలో ఆస్తులను జప్తు చేస్తామని నోటీసుల్లో అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

దుండిగల్,మార్చి6: అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. గాజులరామారం డివిజన్ దేవేందర్‌నగర్‌లో శంకర్(29)అనే వ్యక్తి కుటుంబసభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి భోజనాంతరం కుటుంబసభ్యులతో కలిసి మాట్లాడి పడుకున్నాడు. గురువారం ఉదయం నిద్రలో నుంచి లేచిచూసే సరికి శంకర్ తన గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఉన్నాడు. కాగా, పోలీసులకు మధ్యాహ్నం వరకు సమాచారం ఇవ్వకపోడంతో పలు అనుమానాలకు తావునిస్తుంది. కాగా శంకర్ ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందనేది మిస్టరీగా మారింది.

భద్రతకు సామర్థ్యానికి మారుపేరు వోల్వో ఎక్స్ వేటర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మోహన్ రామ్ నాథన్

జీడిమెట్ల, మార్చి 6: వోల్వో కంపెనీ కొత్తగా ఈసీ 380 డీఎల్ హై రిచ్ ఎక్స్‌వేటర్ (మిషన్‌ను) హైదరాబాద్‌లోని యునైటెడ్ సా సర్వీసెస్‌కు అందజేసింది. గురువారం జీడిమెట్లలోని ఎస్ఎస్‌వీ ప్యాబ్స్ పరిశ్రమలో వోల్వో కంపెనీ వారు కొంతగా రిలీజ్ అయిన ఈసీ 380 డీఎల్ హై రిచ్ ఎక్స్ కవేటర్ డెమోలీషన్ వాహనాన్ని ప్రారంభించారు. దీనిని కొనుగోలు చేసిన ఆనంద్ అనే వ్యక్తికి వోల్వో కంపెనీ ప్రతినిధులతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డీలర్ రామారావు వాహనాన్ని అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కొత్తగా రిలీజ్ చేసిన మెషిన్ పని తీరును పరిశ్రమలో డెమో ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో వోల్వో సౌత్ వెస్ట్ మార్కెటింగ్ హెడ్ సానుజార్జ్ యునైటెట్ సా సర్వీసెస్ ప్రతినిధి వినోద్ కుమార్, ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ వ్యవస్థాపక చైర్మన్ మోహన్ రామ్ నాథన్, ప్రముఖ స్ట్రక్చరర్ కన్సల్టెంట్ జారీ అహ్మద్ పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో బైక్ దగ్ధం

జగద్గిరిగుట్ట, మార్చి 6: స్టార్ట్ చేస్తుండగా మంటలంటుకొని బైక్ కాలిపోయింది. సాయం అడగడం, ఆర్పే ప్రయత్నం చేయకుండా వాహనదారుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన జగద్గిరిగుట్ట వెంకటేశ్వర నగర్‌లో బుధవారం రాత్రి జరిగింది. చోరీ చేసిన వాహనాన్ని తీసుకెళ్లే క్రమంలో ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నారు. మంటలు ఆర్పిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాహనం ఎవరిది, ప్రమాదం ఎలా జరిగిందనే వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు.

యువతి అదృశ్యం



కొ్ర దివ్య(ఫైల్)

దుండిగల్,మార్చి 6: సహజీవనం చేస్తున్న వ్యక్తితో కలిసి గాంధీ వైద్యశాలకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోకి జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం..గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని న్యూశివాలయనగర్‌లో నివాసముంటున్న సోనీ కూతురు కొ్ర దివ్య(26)కు వివాహం కాలేదు. దీంతో స్థానిక బంధువు అయిన సంతోష్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తున్నది. అయితే ఈనెల 5న ఉదయం సంతోష్‌తో కలిసి నగరంలోని గాంధీ దవాఖానకు వెళ్తున్నానని చెప్పి బయటకు వెళ్లిన దివ్య తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన దివ్య తల్లి సోనీ పరిసర ప్రాంతాల్లో వెతకడంతో పాటు బంధువులు, స్నేహితుల ఇండ్లల్లోనూ ఆరా తీసింది. ఫలితం లేకపోవడంతో గురువారం సోనీ సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అతివేగంతో అదుపు తప్పిన కారు

దుండిగల్,మార్చి6: వేగంగా తీసుకువచ్చిన కారు అదుపుతప్పిన ఘటన గురువారం ఉదయం బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం..కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని చింతల్ ఐడీపీఎల్‌కు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి అనే యువకుడు గురువారం ఉదయం కారులో ప్రగతినగర్ కమాన్ వైపు నుంచి బాచుపల్లి వైపు వెళ్తూ వేగంగా దూసుకు వచ్చి, బాచుపల్లిలోని వీఆర్‌ఎస్ విజ్ఞాన జ్యోతి స్కూల్ సమీపంలో అదుపు తప్పింది. పాపయ్య అనే వ్యక్తికి చెందిన చెరకు రసం బండితోపాటు ఆ పక్కనే ఉన్న సెల్‌ఫోన్ యాక్సెసరీస్ డబ్బా (షాప్) ను ఢీకొట్టింది. వీఆర్‌ఎస్, విజ్ఞాన జ్యోతి పాఠశాల ప్రహరీ గోడను ఢీకొట్టి ఆగిపోయింది. మొబైల్ యాక్సెసరీస్ డబ్బా ధ్వంసం కాగా, సామన్లు సైతం పాడయ్యాయి. చెరకురసం బండి దెబ్బతింది. కారు ముందు భాగంతో పాటు ప్రహరీ గోడ సైతం స్వల్పంగా దెబ్బతింది. చెరుకు రసం బండి యజమాని పాపయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

జగద్గిరిగుట్ట, మార్చి 6: పట్టపగలే ఇంట్లో చోరీ జరిగిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితులు, పోలీసులు తెలిపిన ప్రకారం.. ఆల్విన్ కాలనీలో నివాసం ఉండే శ్రీకాంత్ ప్రైవేటు ఉద్యోగి. ఆయన డ్యూటీకి వెళ్లగా బుధవారం సాయంత్రం అతడి తల్లిదండ్రులు ఇంట్లో ఉన్నారు. తండ్రి సుదర్శనం ఇంటి బయటకు వెళ్లగా తలుపులు తీసి ఉన్నాయి. ఇంట్లో శబ్దం కావడంతో చూశాడు. ఓ మహిళ అనుమానాస్పదంగా బయటకు రావడం గమనించి నీవు ఎవరు అని ప్రశ్నించగా.. అతన్ని తోసేసి పారిపోయింది. బాధితులు ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువాలో ఉండాల్సిన ఆరు తులాల బంగారం, పది తులాల వెంటి ఆభరణాలు కనిపించలేదు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదైంది. ఇంట్లో చొరబడిన మహిళ చోరీ సంఘటకు ముందు సమీపంలోని ఓ స్టూడియో వద్ద చోరీకి ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఫొటోలు దిగి తర్వాత ఎక్కువ ధర చెప్పారని వాదించింది. స్టూడియో నిర్వాహకులు ప్రశ్నించగా.. అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఆమెతోపాటు మరో వ్యక్తి కూడా ఆ పరిసరాల్లో తిరిగినట్లు తెలుస్తున్నది.

పిల్లల అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

కుత్బుల్లాపూర్ సత్ జ్ఞాన్ హైస్కూల్ వెంకటేశ్వరనగర్‌లో గురువారం విద్యార్థులు తల్లిదండ్రులు, టీచర్స్‌కు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తగా వేణుకళ్యాణ్ పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రుల మార్గదర్శకత్వం యొక్క ప్రాముఖ్యత, అభివృద్ధి ప్రక్రియలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. నేడు సమాజంలో సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎక్కువగా ఉందని, పిల్లలందరూ జాగ్రత్తగా ఉండాన్నారు. 10వ తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం మాట్లాడుతూ స్వయంకృషితో పైకి వచ్చినవారి అనుభవాలు విని ఆచరిస్తే ప్రతిఒక్కరూ ప్రయోజకులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చింతల మహేశ్, అకాడమీక్ డైరెక్టర్ చింతల మానస్, పేరెంట్స్, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్, మార్చి 6

వ్యక్తి ఆత్మహత్య

జగద్గిరిగుట్ట: మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. వరంగల్‌కు చెందిన రాజు(40)ఆస్‌బెస్టాస్ కాలనీలో నివాసం ఉంటూ సెంట్రింగ్ కార్మికుడిగా పని చేస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసై నెల రోజులుగా పనికి వెళ్లడంలేదు. గురువారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందాడు.పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

గంజాయి విక్రేత అరెస్ట్

మాదాపూర్, మార్చి 6: గంజాయి నిల్వ, విక్రయిస్తున్న నిందితులను డీటీఫ్ శంషాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన గురువారం శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన ప్రకారం..రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణ ప్రియా ఆదేశాల మేరకు శంషాబాద్ టీంతో కలిసి చందానగర్, శేరిలింగంపల్లిలో గంజాయి విక్రయిస్తున్న నిందితులపై దాడి చేయగా బీహార్‌కు చెందిన నరేశ్(33) ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తీసుకువచ్చి సరఫరా చేస్తుంటాడు. పశ్చిమబెంగాల్‌లోని మాల్దాకు చెందిన హెరాయిన్ పెడ్లర్ సుబోల్ బిశ్వాస్(33)గంజాయి, హెరాయిన్‌ను విక్రయిస్తుంటాడు. శంషాబాద్ డీటీఎఫ్ పోలీసులు ఈనెల 6న చందానగర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో దాడి చేయగా వారి వద్ద గంజాయి, హెరాయిన్ ఉన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులు వారి ఇరువురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 3.1 కిలోల గంజాయి పొడి, 7.5 గ్రాముల హెరాయిన్, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. సీఐ బి. ప్రవీణ్‌కుమార్, ఎస్సై జి.శ్రీకాంత్ రెడ్డి, ఫక్రుద్దీన్, మల్లేశ్, గణేశ్, నెహ్రూ, శేఖర్ ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my clients **Mrs. Soudhamini Prodduturi,** W/o Dr. P.Vijay Kumar, **and Mr.Vikram Chandra Prodduturi,** S/o. Dr.P.Vijay Kumar, **Both R/o** Plot No.20C, MLA Ccolony, Road No12, Banjara Hills, Hyderabad have entered into Agreement of sale dated 28-02-2025 to purchase Plot No.18 Comprising Rohini (Madhapur) Layout admeasuring 464.00 square meters or 555.00 sq. yards in T.S./R.S. No.64, Serilingampally Village, Ranga Reddy District, Telangana State from its lawful owner **M/s SRI KRISHNA PHARMACEUTICALS LIMITED,** having its registered office at C4 Industrial Area Uppal, Hyderabad, Telangana State, India - 500039, represented by its Chief Financial Officer and Authorised Signatory Mr. Nikhil Bihari Pandey and my clients have paid substantial amount as advance sale consideration to them.

If any person or persons, Banks, Financial Institutions, Govt. Department, public or private authorities, etc, whosoever having any objection / claim / right over the property for the said transaction may approach to my office along-with all relevant original documents, etc, within (7) days from the date of this publication. Thereafter, no claim or anybody will be entertained and my client will proceed for registration of sale deed to complete the sale transaction

Sd/- K.CHANDRA SEKHAR
Advocate
11-5-600, Red Hills, Nampally, Hyderabad-4.
Cell: 9848491851

IN THE COURT OF THE VII ADDL. DISTRICT & SESSIONS JUDGE AT VIJAYAWADA
O.S.No. 102/2022

Between:
Goberu Prasanthi and 2 Others ...Plaintiffs
And
K. Sai Prasad and 6 Others ...Defendants
Substitute Service of Summons Defendant No.1 Kaza Sai Prasad S/o. K. Ramachandra Rao, R/o. Lakshmi Vihar, Arch-2, T. Junction, Near Low Bridge, Nallagantla, Sherlingampalli Post, R.R. District, Telangana State.

పై నెంబరు దావాలో ఒకటవ ప్రతివాది అయిన మీకు పై దావా సమను పంపగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు దావా సంగతులు తెలియ జేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించి యున్నారు. కావున తేది: 19-03-2025వ తేదీన ఉదయం 10.30 ని.లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించె దరని ఇందు మూలముగా తెలియజేయడ మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 19-03-2025

Sd/- BSNK Law Associates
B. Suryanarayana Kumar
B. Sai Krishna Karthik
#32-15-104, 1st Floor, 0-1
Classic Towers, Ratnamamba Street
Moghalrajpuram. Vijayawada-10
Ph: 9848017859, 8185956019
విజయవాడ: 03-03-2025

యాక్సిస్ బ్యాంక్ — కార్పొరేట్ ఆఫీస్, స్ట్రక్చర్డ్ అసెట్స్ గ్రూప్, 7వ అంతస్తు, యాక్సిస్ హౌస్, సి-2, వడియ ఇంటర్నేషనల్ సెంటర్, పాండురంగ్ బుద్కర్ మార్గ్, వొర్లి, ముంబై-400025

స్విస్ చాలెంజ్ ప్రాసెస్ క్రింద బకాయిల కేటాయింపు కొరకు పిలుపు

పోటి బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా దిగువ ఖాతాలలో మిగిలిన డెట్ సేకరణ నిమిత్తం ARCs/NBFCs/FIs/ అనుమతించబడిన ట్రాన్స్‌ఫరీస్ నుండి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (యాక్సిస్, ది బ్యాంక్) ప్రతిపాదనలు కోరుతోంది. డెట్ విక్రయం **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఏది ఉంటే అది", "అక్కడ ఏమున్నదో అది"** మరియు **"రికోర్స్ లేని"** ప్రాతిపదికన ఉంటుంది.

ఖాతా పేరు	31.05.2024 నాటికి అసలు బకాయి	రిజర్వు ధర
శ్రీ సురేంద్ర సబ్బినేని	రూ.4,30,00,000/- (రెండు రుణ ఖాతాలు)	రూ.7,00,68,943.00 (రెండు రుణ ఖాతాలు)

ప్రొసీజర్ షెడ్యూల్ మరియు బిడ్ కొరకు టైమ్ లైన్స్ దిగువ తెలుపబడినవి:

బిడ్ ప్రక్రియ	టైమ్ లైన్స్
ARCs/NBFCs/FIs/ అనుమతించబడిన ట్రాన్స్‌ఫరీస్ రూ.0.10 కోట్ల బయానా (EMD)తో సహా ఆసక్తి వ్యక్తీకరణ దాఖలు చేయవలెను	13.03.2025న సా॥05.00 గం॥
డ్యూ డెలిగెన్స్ కొరకు టైమ్‌లైన్	13.03.2025 నుండి 30.03.2025
బిడ్ డాక్యుమెంట్స్/ బిడ్డింగ్ ఆఫర్ దాఖలు చివరి తేది	31.03.2025 న లేదా ఆలోగా మ॥ 3.00గం॥
వేలం/ఇ-వేలం ప్రక్రియ మరియు గెలుపొందిన బిడ్డరు /ఆఫర్ డిక్లరేషన్	03.04.2025 న లేదా ఆలోగా సా॥ 5.00గం॥
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ద్వారా అంగీకారం జారీ (యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ సమర్థ ప్రాధికారి ఆమోదంకు లోబడి ఉంటుంది)	07.04.2025 న లేదా ఆలోగా
అసైన్‌మెంట్ పరిశీలన స్వీకరణ మరియు అసైన్‌మెంట్ అగ్రిమెంట్ అమలు	10.04.2025 న లేదా ఆలోగా

ఆఫర్ నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి:

1. సదరు అసైన్‌మెంట్ అప్‌ఫ్రంట్ 100% క్యాష్ ప్రాతిపదికన మాత్రమే ఉంటుంది.
2. ఈ అసైన్‌మెంట్ ప్రస్తుత ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం స్విస్ చాలెంజ్ పద్ధతిలో చేయబడుతుంది.
3. ARCs/NBFCs/FIs/ ట్రాన్స్‌ఫరీస్ (బిడ్డరు) ముంబై వద్ద చెల్లించబడు విధంగా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ.10 లక్షల బయానాతో సహా షరతులు లేని ఆసక్తి వ్యక్తీకరణ దాఖలు చేయవలెను, డ్యూ డెలిగెన్స్ నిర్వహణలో వారి ఆసక్తిని మరియు shaik.azuruddin@axisbank.comకు ఇమెయిల్ పంపి పై అకౌంట్/డెట్ పొందుటను తెలియజేయవలెను మరియు దిగువ తెలిపిన చిరునామా వద్ద బయానాతో సహా EOI ఒరిజినల్ హార్డ్ కాపీని దాఖలు చేయవలెను: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 5-2-183/184 సికింద్రాబాద్-500003, మొబైల్ నెం.+91-7330999018.
4. షరతులు లేని EOIతో సహా బ్యాంక్ ద్వారా బయానా మొత్తం స్వీకరించిన తర్వాతనే ప్రాసెస్‌లో పాల్గొనుటకు ఆసక్తి గల బిడ్డర్లు అనుమతించబడతారు.
5. ఏ కారణాలు తెలియజేయకుండా ఏదేని అనర్హమైన EOI తిరస్కరించుటకు లేదా అనుమతించుటకు బ్యాంకుకు హక్కు కలదు.
6. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ద్వారా నిర్ణీత నమూనాలో బహిర్గత కాని ఒప్పందం అమలుకు లోబడి పై అకౌంట్స్/డెట్స్ పొందుటలో వారి ఆసక్తిని తెలియజేసిన బిడ్డర్లతో ప్రిలిమినరీ ఇన్ఫర్మేషన్ మెమోరాండం (PIM) పంపబడును. పై అకౌంట్/డెట్ పూర్తి వివరాలను PIM కలిగి ఉంటుంది. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌తో లభించే డాటా ఆధారంగా సదరు సమాచారం పూర్తిచేయబడును. మరియు అసెట్స్ నాణ్యత గురించి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ఎలాంటి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా భావించరాదు. బిడ్డర్లు స్వంత శ్రద్ధ, పరిశోధన, విశ్లేషణ మరియు వ్యక్తిగత తనిఖీ చేసుకోవలెను.
7. ఒకవేళ ఒక బిడ్డర్ కంటే ఎక్కువ ఉంటే అమ్మకం రాణిగంజ్ హైదరాబాద్ వద్ద ప్రైవేట్ వేలం లేదా ఇ-వేలం ద్వారా నిర్వహించబడును, ప్రక్రియ సమయంలో పాల్గొను బిడ్డరలకు వివరాలు అందించబడును.
8. డ్యూ డెలిగెన్స్/ ఇండిపెండెంట్ వెరిఫికేషన్‌ను పాల్గొను బిడ్డర్లు వారి స్వంత ఖర్చులతో చేసుకోవలెను. ఆఫర్ దాఖలు చేయుట ద్వారా, వారి పూర్తి సంతృప్తి మేరకు లయబిలిటీస్, లీగల్ ప్రొసీడింగ్స్, రుణభారాలు మరియు ఏదేరి ఇతర బకాయిలు కవర్ చేసే అన్ని విషయాలను బిడ్డర్లు స్వంత శ్రద్ధ, పరిశోధన, విశ్లేషణ మరియు వ్యక్తిగత తనిఖీ చేసుకున్నట్లుగా భావించబడును.
9. ప్రక్రియ సమయంలో బిడ్ /ఆఫర్ డాక్యుమెంట్ నమూనా పాల్గొను బిడ్డర్లకు ఏర్పాటు చేయబడును, వారు వేలం ప్రక్రియలో ఇన్‌స్టిట్యూషన్‌కు ప్రాతినిధ్యం వహించడానికి మరియు బిడ్ దాఖలు కొరకు అధికారం ఇవ్వబడిన అఫీషియల్స్ వివరాలు (పేరు, డెసిగ్నేషన్, ఫోన్ నెం. మరియు ఇమెయిల్ చిరునామా)తో సహా సంతకంచేయబడిన బిడ్/ ఆఫర్ డాక్యుమెంట్‌ను దాఖలు చేయవలసి ఉంటుంది. సంతకంచేయబడిన బిడ్/ఆఫర్ డాక్యుమెంట్ స్కాన్ చేయబడిన కాపీని ఇమెయిల్ shaik.azuruddin@axisbank.com కు దాఖలు చేయవలెను, మరియు సంతకంచేయబడిన బిడ్ డాక్యుమెంట్ మరియు దానిలో తెలియజేయబడిన ఇతర డాక్యుమెంట్లను శ్రీ షేక్ అజారుద్దీన్‌కు పంపవలెను. అన్ని ఆవశ్యక డాక్యుమెంట్లను బిడ్/ఆఫర్‌తో సహా 31.03.2025న మ.3.00 గం.కు లేదా ఆలోగా చేరవలెను.
10. షరతులు కలిగిన మరియు అనిశ్చితమైన ఆఫర్లు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ చే అనర్హతకు దారి తీస్తాయి.
11. పాల్గొను బిడ్డర్లు ఒక్కసారి దాని/వారి ఆఫర్ దాఖలు చేశాక ఉపసంహరించుకోవడానికి లేదా రద్దు చేయడానికి అర్హులు కారు. గెలుపొందిన బిడ్డరు బిడ్ దాఖలు చేసిన తర్వాత వేలం ప్రక్రియ నుండి ఉపసంహరించుకోబడినచో సదరు ఏదేని ముందు చెల్లించిన బిడ్ మొత్తం/ బయానా జప్తుచేసుకోబడును మరియు సదరు బిడ్డరు నుండి ఇంటరెస్ట్, నష్టాలు మొదలైనవి చార్జ్ చేయుటకు యాక్సిస్ బ్యాంకుకు హక్కు కలదు మరియు అమలులో ఉన్న వర్తించు చట్టాల ప్రొవిజన్ల క్రింద సదరు బిడ్డరుపై కేస్ ఫైల్ చేయుటకు స్వంత విచక్షణ కలదు.
12. గెలుపొందిన బిడ్డరుచే దాఖలు చేయబడిన ఏదేని బిడ్ మొత్తం/ EMD/ బయానా మొత్తం వాపసు చేయబడని ప్రాతిపదికన ఉంటుంది మరియు సదరు బిడ్ మొత్తం/ EMD/ బయానా మొత్తం ఏ సందర్భంలోను (గెలుపొందిన బిడ్డరు/ఆఫర్ ద్వారా బిడ్ రద్దు లేదా ఉపసంహరించుకొనుటకు పరిమితం కాకుండా) గెలుపొందిన బిడ్డరుకు వాపసు చేయబడదు.
13. ఆఫర్ల మూల్యాంకనం యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ స్వంత విచక్షణ మేరకు ఉంటుంది.
14. సదరు ఆఫర్ 10 ఏప్రిల్ 2025 వరకు చెల్లుబాటులో ఉంటుంది, సదరు కాల వ్యవధిలో అసైన్‌మెంట్ పరిశీలన స్వీకరణ, అసైన్‌మెంట్ అగ్రిమెంట్ అమలు మొదలగు మొత్తం ప్రక్రియ పూర్తవుతుంది. సదరు టైమ్‌లైన్స్ యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ స్వంత విచక్షణ మేరకు మాత్రమే పొడగించబడును.
15. గెలుపొందిన బిడ్డర్లు ప్రక్రియ ముగిసిన తర్వాత బయానాను తిరిగి పొందవచ్చును, దానిపై ఎలాంటి వడ్డీ చెల్లించబడదు.
16. బిడ్డరు, ఏదేని మూడవ పార్టీ యొక్క ఏదేని చర్య (సస్పెండెడ్ మేనేజ్‌మెంట్/ప్రమోటర్/ శ్రీ సురేంద్ర సబ్బినేని యొక్క సంబంధ పార్టీలకు పరిమితం కాకుండా వాటితో సహా) కారణంగా లేదా కోర్ట్స్/ ట్రిబ్యునల్/ ఫోరం మొదలగు వాటి ద్వారా ఏదేని ఆలస్యం జరిగితే యాక్సిస్ బ్యాంక్ బిడ్ మొత్తం/ EMD/ బయానా మొత్తం రీఫండ్ లేదా ఏదేని ఇంటరెస్ట్/ క్లెయిం/ నష్టాలకు బాధ్యత వహించదు.
17. యాక్సిస్ బ్యాంక్ దృష్ట్యా సదరు ప్రక్రియ సాధ్యం కాదని లేదా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ప్రయోజనంకు ప్రతికూలంగా ఉన్నచో ఏ కారణాలు తెలియజేయకుండా ఏ స్టేజిలోనైనా అమ్మకం నియమ నిబంధనలను మార్పు చేయుటకు, మరియు ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించుటకు, అమ్మకం నుండి అసెట్స్ ఉపసంహరించుకొనుటకు, అమ్మకం/అసైన్‌మెంట్ వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు యాక్సిస్ బ్యాంకుకు హక్కు కలదు. అమ్మకం/ అసైన్‌మెంట్ ప్రక్రియకు సంబంధించి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అన్ని నిర్ణయాలు తుదిగా ఉంటుంది. బిడ్ల తిరస్కరణ మరియు /లేదా అమ్మకం ప్రక్రియ కొట్టివేయబడిన/రద్దు చేయబడినచో పరిహారానికి ఎలాంటి క్లెయింలు ఉండదు.
18. డెట్ అసైన్‌మెంట్ యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క సమర్థ ప్రాధికారి ఆమోదం మేరకు ఉంటుంది. ఏ కారణాలు తెలియజేయకుండా ఏదేని ఆఫర్‌ను తిరస్కరించుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు హక్కు కలదు.
19. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క సమర్థ ప్రాధికారిచే గెలుపొందిన బిడ్డరుగా అంగీకరించిన/ నిర్ధారించిన అత్యధిక బిడ్డరు మొత్తం కొనుగోలు ప్రతిఫలంను చెల్లించాలి మరియు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌చే ఇవ్వబడిన అంగీకారం/నిర్ధారణ కమ్యూనికేషన్‌లో పేర్కొన్న సమయంలోగా అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయవలెను.
20. గెలుపొందిన బిడ్డరు (అసైనీ) అన్ని చట్టబద్ధమైన, రెగ్యులేటరి మరియు ఇతర కాంప్లియన్స్ పూర్తి చేయుటకు పూర్తి బాధ్యత వహించవలెను. మరియు అసెట్ల బదిలీ/ అసైన్‌మెంట్ నిమిత్తం స్టాంప్ డ్యూటి మరియు రిజిస్ట్రేషన్ చార్జీలు నిమిత్తం అన్ని ఖర్చులు, వ్యయాలును అసైనీ భరించాలి.

తేది: 07.03.2025 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం: హైదరాబాద్ — **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**